APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 61 గుంటూరు, మంగళవారం 11- 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## కేఏ పాల్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం



**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణాలను.. పీపీపీ మోడ్‌లో పూర్తి చేసి నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా వైసీపీ అధినేత జగన్ ప్రత్యేక యాత్ర కూడా తలపెట్టారు. ఇక ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్.. సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. అయితే ఈ విషయంలో తాజాగా కేఏ పాల్‌కు సుప్రీంలో చుక్కెదురు అయింది. కేఏ పాల్‌పై అత్యున్నత ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. మీడియాలో ప్రచారం కోసం పిటిషన్లు దాఖలు చేస్తున్నారని జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని కేఏ పాల్‌కు సూచించింది. ఇదొక్కటే కాదు.. గతంలో పలుమార్లు సుప్రీం కోర్టు మెట్లు ఎక్కారు కేఏ పాల్. 2024లో తిరుమలను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలంటూ సుప్రీం కోర్టులో పాల్ పిటిషన్ వేశారు. తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంపై దర్యాప్తుకు మూడు లేదా ఆరు నెలల కాలపరిమితి విధించాలని, తిరుమలలో హిందూ, క్రిస్టియన్ గొడవలు జరగకుండా ఉండాలంటే తిరుమలను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. డిస్మిస్ చేసింది. దేశంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లకు (ఈవీఎం) బదులు.. బ్యాలెట్ పేపర్లను వినియోగించాలంటూ 2024లో కేఏ పాల్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టేసింది. ఈ సందర్భంగా.. మీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఏం లేదు.. ఓడిపోయినప్పుడే ఈవీఎం ట్యాపరింగ్ ఆరోపణలు వస్తాయా అని ప్రశ్నించింది.

2023లో తెలంగాణ సెక్రటేరియట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై సీబీఐ విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అది అగ్నిప్రమాదం కాదని, నర బలి అని పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే తన భద్రతను ప్రభుత్వం తొలగించిందని, దీంతో తనకు ప్రాణ హాని ఉందని కేఏ పాల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కోర్టు.. మీరొక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి.. మీ ఉద్దేశం వేరు అని.. ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక దానితో మరొక అంశానికి ముడిపెట్టొద్దని చెప్పింది. సచివాలయంలో అగ్ని ప్రమాద ఘటనపై తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది. ఈ సందర్భంగా దేశంలో జరిగే అగ్నిప్రమాదాలపై సీబీఐతో విచారణ జరిపించాలా.. అంటూ పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది.

## భారీ పేలుడు..

## ఇదీ అక్కడ పరిస్థితి.

**న్యూఢిల్లీ, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ గేట్ నెంబర్ 1 దగ్గర పార్కింగ్ చేసిన కారులో ఈ బ్లాస్ట్ జరిగింది. ఈ పేలుళ్లకు 10 మంది చనిపోగా, 20 మందికి తీవ్ర గాయాల య్యాయి. పేలుడు ధాటికి ఐదు కార్లు ధ్వంసం అయ్యాయి. పలు వాహనాలకు మంటలు అంటుకోగా.. సమీపంలోని దుకాణాలు సైతం ధ్వంసం అయ్యాయి. ఘటనలో ఇప్పటి వరకు 8 మంది చనిపోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. పేలుడు చోటు చేసుకున్న ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టారు అధికారులు. ఏడు ఫైరింజన్ల సహాయంతో మంటలార్పుతున్నారు. ఈ పేలుడుకు ఘటనా స్థలంలో పరిస్థితికి సంబంధించిన విజువల్స్ మీకోసం..ఈ పేలుడుపై డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ ఏకే మాలిక్ మాట్లాడారు. 'చాందిని చౌక్ మెట్రో స్టేషన్ వద్ద కారులో పేలుడు సంభవించిందని మాకు సమాచారం అందింది. వెంటనే స్పందించాను. 7 ఫైరింజిన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. 7.29 కి మంటలు అదుపులోకి వచ్చాయి. ఈ ఘటనలో చాలా మంది చనిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం ఫైర్ సిబ్బంది అంతా ఘటనా స్థలంలోనే ఉండి సహాయక చర్యలు అందిస్తున్నారు.' అని చెప్పారు.సీఆర్‌పీఎఫ్ డీఐజీ కిషోర్ ప్రసాద్ పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడిన ఆయన.. వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పేలుడుకు గల కారణాలపై విచారణ చేస్తున్నమని చెప్పారు.






# కేబినెట్ భేటీ...

# సీఎం కీలక ఆదేశాలు

**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం నాడు మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుధీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు.వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే వాళ్ళ ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎజెండాగా పెట్టుకుని ఇంచార్జి మంత్రులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ

2 లో


## అందెశ్రీ ఆకస్మిక మృతి

## తీరని లోటు

**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రముఖ కవి, వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి తీరని లోటని మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కూడా అందెశ్రీ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. అందెశ్రీ మరణం దిగ్భ్రాంతి కలిగించిందని, తెలుగు సాహిత్యానికి ఇది తీరని లోటు అని ట్విట్టర్‌లో పేర్కొంటూ ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అందెశ్రీకి నివాళులు అర్పిస్తున్నారు.



## అందెశ్రీ మరణంపై చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం



**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ప్రముఖ కవి, వాగ్గేయకారుడు, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని అభివర్ణించారు. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అందెశ్రీకి నివాళులు అర్పిస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ప్రముఖ కవి, రచయిత, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## అందెశ్రీ మరణం బాధాకరం



**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ ) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ అందెశ్రీ మరణం పట్ల

2 లో

## రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి

**అమరావతి, నవంబర్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి–విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్'



రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన


# అందెశ్రీ మరణం బాధాకరం

తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ గారి మరణం బాధాకరం. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేయడం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. తెలంగాణ జానపదం, మాండలికంపై ఆయనకు ఉన్న పట్టు అసాధారణం. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' వంటి గీతాలు సమాజంపై ఆయనకున్న అవగాహనకు నిదర్శనం. 'జయ జయహే తెలంగాణ' గీతం ద్వారా ఆయన తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచిపోతారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" అని పవన్ తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రాష్ట్రాన్ని గ్రోత్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చంద్రబాబు వెల్లడి

వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

# ఆదర్శం ఆమె జీవితం



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 10** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ పెద్దలు స్వర్గీయ మేడపాటి సుబ్బారెడ్డి భార్య కుసుమ కుమారి వర్ధంతి సందర్భంగా ఈ రోజు బలభద్రపురం కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు వారి కుమారుడు వెంకట నారాయణ రెడ్డి అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు.

కీర్తి శేషులు కుసుమ కుమారి ఎంతో ఆదర్శ వంతమైన జీవితం గడిపారు. భర్త స్వర్గీయ సుబ్బారెడ్డి ఉద్యోగ రీత్యా మరియు గ్రామంలో ప్రతీ విషయం లో ఆయన పాత్ర ఉండే రోజులు ఆవి. దానితో ఆయన కుటుంబం కన్నా గ్రామస్తుల శ్రేయస్సు కోసం సమయం హెచ్చించేవారు, దానితో ఆవిడే కుటుంబం ను తీర్చిదిద్ది పిల్లల ఉన్నతి కి కృషి చేశారు. ఆ రోజులలో బలభద్రపురం గ్రామంలో ఒక పెద్ద కుటుంబం గా గ్రామస్థులకు అనేక విషయం లలో సహాయకరిగా ఉ ఒండేవారు. అప్పటి గ్రామ రాజకీయాలను శాసించే స్థితి వీరికి ఉండేది. ఇప్పటికి గ్రామం లో వీరి కుటుంబం విలువ ప్రతిష్ట అలాగే వున్నాయి.


ఈ సందర్భంగా జరిగిన అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ కుసుమ కుమారి ఆత్మ శాంతి కోసం ప్రార్థన చేశారు. మా అందరికీ ఎంతో ఆప్తులు కీర్తి శేషులు కుసుమ కుమారి అని తనకు తల్లి అని ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి అంటూ ఆమె ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# మొంథా తుఫాను సమయంలో మంత్రుల పనితీరుపై ప్రశంసలు



చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా తుపాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి, ప్రజలకు అండగా నిలిచిన మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అందరి సమష్టి కృషితోనే పెను నష్టాన్ని నివారించగలిగామని ఆయన ప్రశంసించారు. మొంథా తుపాను సమయంలో ప్రతి మంత్రి తమకు కేటాయించిన ప్రాంతాల్లోనే ఉండి, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించడం వల్ల ప్రజలకు వేగంగా సేవలు అందాయని సీఎం పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక కార్యక్రమాలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు. ఈ సమష్టి కృషే మంచి ఫలితాలను ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో టెక్నాలజీ వినియోగంపై కూడా చంద్రబాబు మాట్లాడారు. ఆర్టీజీ సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని వివరించారు. మంత్రులు, అధికారులు ఒక బృందంగా పనిచేయడం తాను ప్రత్యక్షంగా గమనించానని, వారి కష్టానికి అభినందనలు అని చంద్రబాబు పేర్కొన్నారు.

# మా ప్రాణం నువ్వే రాజేష్. మిత్రులు



**బిక్కవోలు క్రైం కౌంటర్ నవంబర్ 10.** వారి స్నేహ బంధం చూసి లోకానికి కన్ను కుట్టింది. వారి అన్యోన్యత చూసి కాలం ఓర్వలేకపోయింది. ఆ స్నేహ బంధం లో ఒక పేగును దేవుడు తనలో కలిపేసుకొన్నాడు. అందమైన స్నేహంలో విసాదం మిగిల్చి నేటికీ సంవత్సరం ఐనా ఆ మిత్రులు ఇంకా కోలుకోలేదు, ఆనాటి స్నేహ జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ కన్నీటి పర్యంతం అయ్యారు. బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం బుంగా సూరిబాబు కుమారుడు రాజేష్, అయినవిల్లి ప్రసాద్, అయినవిల్లి శేఖర్ బాబు, ఉంద్రాసపు రవి కుమార్, చాపల రాజ కిరణ్ లు మంచి స్నేహితులు. ఎన్నో సేవా కార్యక్రమంలు చేస్తూ మంచి స్నేహితులుగా గుర్తింపు తెచ్చుకొన్నారు. గత సంవత్సరం ఇదే రోజు రాజేష్ ను విది వక్రీంచి భూమి నుండి పై లోకాలకు తీసుకుపోయింది. ఈ రోజు రాజేష్ వర్ధంతి సందర్భంగా అతని జ్ఞాపకాలను తలచుకొంటూ అతని ఆత్మ కు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.

ఆకలి తీరిన వృద్ధులు అన్నదాత సుఖీభవ అని రాజేష్ ఆత్మ శాంతి కోసం ప్రార్థన చేశారు. రక్తభందం కన్నా విలువైన స్నేహానికి నిజమైన అర్థం గా నిలిచిన ప్రసాద్, శేఖర్, రవి కుమార్, రాజ కిరణ్ లు చనిపోయిన రాజేష్ యందు చూపిస్తున్న ప్రేమ అభిమానం వెల్లకట్టలేనివి అని ఎందరో స్నేహితులకు వీరు ఆదర్శం గా నిలుస్తారని ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలుపుతూ రాజేష్ ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు






**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం. నరసరావుపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పూదోట ఫౌండేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని . భవిష్యత్తులో పూదోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలనికోరిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణవార్డు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 24 కోట్ల పెట్టుబడితో 29.91 ఎకరాలలో పరిశ్రమల ఏర్పాటు..

### అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

### పనులను పర్యవేక్షిస్తున్న పల్నాడు జిల్లా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్..



**పల్నాడు జిల్లాకు మహర్దస..** పల్నాడు జిల్లా కలెక్టరేట్,నవంబర్ 10(క్రైం కౌంటర్ డెస్క్): జిల్లాలో 24కోట్ల పెట్టుబడి ద్వారా 29.91 ఎకరాలలో వివిధ పరిశ్రమల స్థాపన కారిక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానం ద్వారా పనులు ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. 30వ పార్ట్నర్‌షిప్ సమ్మిట్ -2025 సమావేశం సందర్భం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా నుంచి ఎం ఎస్ ఎం ఈ పార్కులను వర్చువల్ విధానం ద్వారాప్రారంభిస్తారని

జిల్లా పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్కులను ఆన్‌లైన్ ద్వారా ఆవిష్కరించినా అనంతరం అధికారులు పనులను చేపట్టనున్నాట్లు తెలిపారు. ఈ మహోత్కర కార్యన్ని 11.11.2025 న ఉదయం 10.30 గంటలకు నిర్వహించబడుతుందని అన్నారు

1. ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఆవిష్కరణ, గుండ్లపల్లి, నేకరికల్లు గ్రామంలో 27ఎకరాల 9కోట్ల రూపాయిలు అలాగే
2. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ పునాదిరాయి నడికుడి దాచేపల్లి

2.91 ఎకరాలు 15కోట్ల రూపాయిల తో అభిరుద్ది పనులను చేపట్టానున్నరూ కాగా సంబంధిత నియోజకవర్గం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అధికారులు ఈ కారిక్రమంలో పాల్గొంటారని తెలిపారు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్.

# జలాలపురంలో ఘర్షణ ఇద్దరకు గాయాలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని జలాలపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పొలం విషయం తగాదాలలో రైతు సరిపూడి రామారావు మరియు పువ్వాడ సదాశివరావుకు మధ్య చిన్నపాటి ఘర్షణ జరిగినట్లు గ్రామస్తులు తెలియజేశారు చికిత్స నిమిత్తం పెదకూరపాడు గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇరువురిని చేర్చారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ ప్రాణహాని ఉందంటూ రక్షణ కావాలని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు

# విధ్వంసం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారన్న శ్రీభరత్



ప్రజలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పినా వైసీపీ నేతల వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, అభివృద్ధి అంటే వారికి తెలియదని విశాఖపట్నం టీడీపీ ఎంపీ శ్రీభరత్ విమర్శించారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేయడంలో వైసీపీ నేతలు పీహెచ్‌డీ చేశారంటూ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రావడం, రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్ కు, ఆయన పార్టీ నేతలకు అస్సలు ఇష్టం లేదని ఆరోపించారు. విశాఖలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన యూనిటీ మార్చ్'లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి మంచి చేసేందుకు ప్రపంచస్థాయిలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తుంటే, అదే సమయంలో వైసీపీ ర్యాలీలు చేపట్టడం దురదృష్టకరమని అన్నారు. పేదలను ఎప్పటికీ పేదరికంలోనే

3 లో

# నంబూరి తులసి బాబు కుమార్తెకు ఆశీస్సులు అందించిన కొమ్మలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** గుంటూరు నగరంలో రామినేని ఫక్షన్ హాల్ నందు అమరావతి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నంబూరి తులసి బాబు (బలరాం) కుమార్తె పుష్పలంకరణ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా వెళ్లి ఆ చిన్నారిని ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

## దుర్గి మండలంలో మాచర్ల గౌరవ ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి పర్యటన వివరాలు..



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ధర్మవరం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు వేంచేసియున్న శ్రీ బాలనాగేంద్ర స్వామి వారి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొని, ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నిమిషాలకు గ్రామంలో ధర్మవరం గ్రామ రైతు కమిటి నిర్వహించే ఎడ్ల పందేలను ప్రారంభిస్తారు.

# చనిపోతూ బస్సులో 50మంది ప్రాణాలు కాపాడాడు




రన్నింగ్ బస్సులో డ్రైవర్‌కు గుండెపోటు వచ్చింది.. బస్సులో చూస్తే 50మంది ఉన్నారు. తన ప్రాణాలు పోతాయని తెలిసినా.. ఆ నొప్పిని పంటి బిగువున భరిస్తూనే సమయస్ఫూర్తితో వ్యవహరించి వారందని ప్రాణాలు కాపాడో డ్రైవరన్న. గుండె నొప్పిని భరిస్తూనే బస్సు వేగాన్ని తగ్గించి.. అందర్నీ ప్రమాదం నుంచి కాపాడి.. చివరికి తాను ప్రాణాలు విడిచాడు. బస్సును అక్కడే జాతీయ రహదారిపై ఆపి ఆయన చాకచక్యంగా వ్యవహరించడంతో 50మంది సురక్షితంగా బయటపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ ఘటన జరిగింది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి చెందిన నారాయణరాజు డ్రైవర్. ఆయన రాజమహేంద్రవరం డైట్ ఇంజినీరింగ్ కాలేజీలో బస్సు డ్రైవర్‌గా విధుల్లో ఉన్నాడు. నారాయణరాజు కాలేజీ బస్సులో.. కొత్తపేట మండలం గంటి నుంచి కాలేజీకి బయల్దేరాడు. బస్సులో 50మంది వరకు విద్యార్థులు ఉన్నారు. అయితే ఆయనకు మడికి జాతీయ రహదారిపైకి రాగానే గుండెపోటు వచ్చింది. పాపం నారాయణరాజు పంటి బిగువున ఆ నొప్పిని భరించాడు.. విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని భావించాడు. వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించి బస్సు వేగం తగ్గించడంతో పక్కకు ఆగింది. వెంటనే నారాయణరాజు బస్సు స్టీరింగ్‌పై వాలిపోయాడు. ఆ వెంటనే విద్యార్థులు వెళ్లి చూడగా.. నారాయణరాజు విగత జీవిగా పడి ఉన్నారు. వెంటనే అతడ్ని ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు తేల్చారు. వారు కాలేజీ యాజమాన్యానికి సమాచారం ఇవ్వగా.. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందింది. అయితే నారాయణ రాజు తాను చనిపోతూ 50 మంది విద్యార్థులను కాపాడారని స్థానికులు, విద్యార్థులు చర్చించుకున్నారు. గుండెపోటు వచ్చినా, తన ప్రాణాలు పోతున్నా సరే సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాదం జరగకుండా విద్యార్థుల్ని కాపాడాడు. చాకచక్యంగా బస్సును పక్కకు నిలిపి ప్రాణాలు కోల్పోయాడు. అందరూ నారాయణరాజును రియల్ హీరో అంటూ సంతాపాన్ని తెలిపారు. గతంలో కూడా చాలామంది డ్రైవర్లు ఇలాగే సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రయాణికుల్ని కాపాడిన సందర్భాలు చాలానే ఉన్నాయి. తాజాగా కోనసీమ జిల్లాలో మరో ఘటన జరిగింది.

# ఎమ్మెల్యే భాష్యం కు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ చినరాజు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ గా డాక్టర్ గుడిపూడి చిన్న రాజు నీ నియమించుటకు కారకులైన నారా చంద్రబాబు నాయుడు కి ఐటి మంత్రివర్యులు నారా లోకేష్ కి పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు . డాక్టర్ చినరాజు కుటుంబం మొదటినుండి తెలుగుదేశం పార్టీ కీ వీరా అభిమానులు కార్యకర్త నుండి డాక్టర్ గా ఎదిగి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపునకు మొన్న జరిగిన ఎన్నికలలో కష్టపడి పని చేశారు ఏ కార్యక్రమమైనా పెదకూరపాడు మండలంలో తన సొంత ఖర్చుతో పార్టీని ముందుండి ప్రజల్లో తీసుకెళ్లారు డాక్టర్ చినరాజు . ఈ సందర్భంగా చినరాజు మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే గారికి హృదయపూర్వక ధన్యవాదాలు మరోసారి తెలియజేస్తున్నారని తెలిపారు. మరో పక్క చిన్న రాజుకు పదవి దక్కటంతో మండలం అంతా చినరాజు ఇంటి వద్ద భారీ బాణాసంచా తో సంబరాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# తిరుమల అన్నప్రసాదం వీడియోపై అంబటి రాంబాబు రియాక్షన్

తిరుమల అన్నప్రసాదంపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలుసోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తిరుమలలో అన్నప్రసాదం బాగుందని ప్రశంసిస్తూ ఆయన చేసిన వీడియో చర్చకు దారితీసింది. వైసీపీ నేత, అందులోనూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడే అంబటి రాంబాబు వంటి లీడర్ అన్నప్రసాదం నాణ్యతను మెచ్చుకుంటూ వీడియో షేర్ చేయడంపై పెద్దఎత్తున చర్చ జరిగింది. అయితే ఈ విషయం మీద అంబటి రాంబాబు స్పందించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ సోమవారం రోజున గుంటూరు జిల్లా కోర్టు వద్ద వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల అన్నప్రసాదం గురించి తాను చేసిన వ్యాఖ్యలపై అంబటి రాంబాబు స్పందించారు. 1985 నుంచి తిరుమలలో ఉచిత భోజనం పెడుతున్నారని అంబటి రాంబాబు అన్నారు. తిరుమలలో ఉచిత భోజనం కోసంశ్రీవారి భక్తులు వేల కోట్ల వరకూ విరాళాలు ఇచ్చారన్నారు. దాదాపు 40 ఏళ్ల నుంచితిరుమల కొండపై శ్రీవారి భక్తులకు ఉచితంగా అన్న ప్రసాదం అందిస్తున్నారన్న అంబటి రాంబాబు.. తాను ఇప్పుడు వెళ్లి భోంచేశాను కావున.. భోజనం బాగుందని చెప్పానని క్లారిటీ ఇచ్చారు. కానీ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు గొప్పగా పనిచేశారంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేయటం కూటమి నేతలకు బాగా అలవాటేనంటూ అంబటి రాంబాబు విమర్శించారు. తిరుమల లడ్డూ ప్రసాదంతో చంద్రబాబు రాజకీయం చేశారని.. ఇప్పుడు అన్నప్రసాదంపై తాను చేసిన వ్యాఖ్యలను రాజకీయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అంబటి అన్నారు. మరోవైపుఈ వ్యవహారంపై



ఎక్స్ వేదికగానూ అంబటి రాంబాబు స్పందించారు. తిరుమల వెంగమాంబ ఉచిత భోజనం గురించి తాను చెప్పిన మంచి మాటలతో శునకానందం పొందుతున్న వారికి అభినందనలు అంటూ అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉచిత భోజనం రుచికరంగా ఉందని.. అలాగే అన్నప్రసాద వితరణ కేంద్రం కూడా పరిశుభ్రంగా ఉందంటూ అంబటి రాంబాబు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రానికి వెళ్లిన అంబటి రాంబాబు.. అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆ విషయాన్ని వివరిస్తూ వీడియో పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశం కాగా.. అంబటి స్పందించారు.

# కొండవీటి చిన్నారావుకి నివాళు లర్పించిన కొమ్మలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం లింగాపురం గ్రామంలో కొండవీటి నాగార్జున నాన్న కొండవీటి చిన్నారావు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

# వందేమాతరం అందరిలో దేశభక్తిని రగిలించింది: సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్ 10: ప్రతి భారతీయుడు అనునిత్యం గుర్తుపెట్టుకోవాల్సిన గేయం వందేమాతర గేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు (%జవీ జష్ట్రుఅనతీఖఎఖఎబ%) నాయుడు అన్నారు. భారత జాతీయ గేయమైన వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం మాట్లాడారు. వందేమాతర నినాదం ఒక శక్తి, పోరాటం, తలవంచని పౌరుషం, తిరుగులేని దేశభక్తి, స్వతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన గేయమని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా వందేమాతర గేయం ఉంటుందని చెప్పారు. ఏడాది పాటు వందేమాతర ఉత్సవాలు నిర్వహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. ప్రధాని పిలుపులో భాగంగా నాలుగు దశలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు.ప్రతి భారతీయుడు అనునిత్యం గుర్తుపెట్టుకోవాల్సిన గేయం వందేమాతరం అని సీఎం పిలుపునిచ్చారు. వందేమాతరం అందరిలో దేశభక్తిని రగిలించిందని చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా దేశాన్ని ప్రధానమంత్రి ముందు తీసుకెళ్తున్నారని అన్నారు. చాలా దేశాల్లో సమర్థవంతమైన నాయకులు లేరని.. 2047వ సంవత్సరానికి భారతదేశంలో అన్నీ నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు ప్రధాని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ గా తయారవుతుందన్నారు. 78 సంవత్సరాల్లో భారతదేశ శక్తి ఏమిటో ప్రపంచానికి చెప్పామన్నారు. అన్ని రంగాల్లో భారతదేశం ముందే ఉంటుందని కొనియాడారు. ఒకప్పుడు వందేమాతరం గేయం భారతదేశానికి స్వతంత్రం రావటానికి స్ఫూర్తినిచ్చిందని.. భారతదేశం నెంబర్ వన్ దేశంగా నిలబడటానికి వందేమాతరం ఒక టానిక్‌గా పనిచేస్తుందన్నారు.


ఉంచాలన్నదే వైసీపీ సిద్ధాంతమని, అందుకే తమ హయాంలో పెట్టుబడిదారులను భయపెట్టి పంపించేశారని మండిపడ్డారు.ర్యాలీల పేరుతో పెట్టుబడుల సదస్సును పక్కదోవ పట్టించి, విశాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించాలని చూస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. పిల్లల భవిష్యత్తు ముఖ్యమో స్వార్థ రాజకీయాలు ముఖ్యమో ప్రజలు గమనించాలి. చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుంది అని శ్రీభరత్ హెచ్చరించారు. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సదస్సులో రూ.9.8 లక్షల కోట్ల విలువైన 410కి పైగా అవగాహన ఒప్పందాలు కుదరనున్నాయని తెలిపారు.రుషికొండపై అనవసరంగా ఖర్చు చేసిన డబ్బుతో ఉత్తరాంధ్రలో పలు మెడికల్ కళాశాలలు పూర్తి చేసి ఉండవచ్చని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. హత్యలు చేసిన వారికి మంత్రి పదవులు, అసభ్యంగా మాట్లాడిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం జగన్ పాలనకే చెల్లిందని ఎద్దేవా చేశారు. గంజాయి కేసుల్లో ఉన్నవారిని జైలుకు వెళ్లి పరామర్శించిన ఘనత కూడా జగన్‌దేనని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే మంత్రివర్గం రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమల స్థాపనను వేగవంతం చేసి, యువతకు ఉపాధి కల్పించడమే తమ లక్ష్యమని శ్రీభరత్ స్పష్టం చేశారు.


# సినిమా



## ట్యాలెంట్‌లో తండ్రికి తగ్గ తనయ.

అల్లు అర్జున్ సతీమణి అల్లు స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ ఫొటోలు, వీడియోలను అందరూ తరచూ షేర్ చేస్తుంటుంది. ముఖ్యంగా అల్లు అర్హ, అయాన్ ల వీడియోలను ఇన్ స్టా గ్రామ్ లో పోస్ట్ చేస్తుంటుంది. వీటికి నెటిజన్ల నుంచి కూడా మంచి స్పందన వస్తుంటుంది. ముఖ్యంగా అల్లు అర్హ ఫొటోలు, వీడియోలకు సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ నేపథ్యంలో అల్లు అర్హకు సంబంధించి స్నేహా రెడ్డి షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. కాగా అల్లు స్నేహా రెడ్డి చిన్నప్పటి నుంచే తన పిల్లలకు అన్ని కళలను నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా తన కూతురు అల్లు అర్హతో దగ్గరుండి మరీ కుమ్మరి పని చేయించింది. మట్టితో అందమైన దీపాలను తయారు చేయించింది. తల్లి సాయంతో అల్లు అర్హ కూడా ఎంతో చక్కగా మట్టి దీపాలను తయారుచేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను స్నేహా రెడ్డి తన సోషల్ మీడియాలో ఖాతాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు అల్లు అర్జున్ గారాల పట్టి ట్యాలెంట్ కు ఫిదా అవుతున్నారు. ట్యాలెంట్ లో బన్నీకి తగ్గ కూతురే అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కుమార్ తో ఓ పాన్ వరల్డ్ మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. ది గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో హాలీవుడ్ లెవల్లో అత్యాధునిక హంగులతో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొనె ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఈ ఆకు చేసే అద్భుతాలు తెలిస్తే అవాక్కే..

తమలపాకు మన సంస్కృతిలో ముఖ్యమైనది. ఇది కేవలం పూజలకు, శుభకార్యాలకు మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనిలో ఉన్న మంచి గుణాల కారణంగా దీనిని ఔషధంగా కూడా వాడుకోవచ్చు. తమలపాకు పాన్ ఆరోగ్యానికి హానికరం అయినప్పటికీ కేవలం తమలపాకు మాత్రమే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. %ూవీజ% జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. తమలపాకుల్లో అనేక రకాల బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయని తెలిసింది.

పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, యూజినాల్, చావిబెటాల్, సినోల్ వంటి ముఖ్యమైన నూనెలు తమలపాకులో ఉంటాయి. తక్కువ మొత్తంలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, కెరోటినాయిడ్లు కూడా రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి.

తమలపాకుల 6 ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు

శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ %-% యాంటీ ఇన్ఫ్లమేటరీ

తమలపాకులలో ఉండే అధిక స్థాయి యాంటీఆక్సిడెంట్లు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాటి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి, కణజాల చికాకును తగ్గించడంలో సహాయపడతాయి. ఆర్థరైటిస్ వంటి పరిస్థితులకు కూడా ఇవి మద్దతునిస్తాయి.

అద్భుతమైన నోటి ఆరోగ్యం

సాంప్రదాయకంగా తమలపాకులను నమలడం ద్వారా నోరు తాజాగా ఉండి, పరిశుభ్రత పెరుగుతుంది. ఆకుల్లోని యాంటీ బాక్టీరియల్ సమ్మేళనాలు దుర్వాసన, చిగుళ్ల వాపు మరియు దంత క్షయం కలిగించే హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తాయి.

ఆరోగ్యకరమైన జీర్ణక్రియ

భోజనం తర్వాత తమలపాకులను తీసుకోవడం వల్ల లాలాజల స్రావం ప్రేరేపించబడి, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది. తమలపాకులోని సమ్మేళనాలు కడుపు పొరను రక్షించి, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

రక్తంలో చక్కెర నియంత్రణ

తమలపాకులలోని సమ్మేళనాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధన సూచిస్తుంది. ఇది మధుమేహం, సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

ముఖ్య అవయవాలకు రక్షణ

తమలపాకులు ముఖ్యమైన అవయవాలకు మద్దతు ఇచ్చే సామర్థ్యాన్ని చూపించాయి. తమలపాకు శరీరాన్ని డీటాక్సిఫై చేసి, కాలేయాన్ని ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి.

గుండె: కొలెస్ట్రాల్, లిపిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

మెదడు: యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మెదడు కణాలను రక్షించి, అభిజ్ఞా పనితీరుకు మద్దతు ఇస్తాయి.

గాయాలు త్వరగా నయం

తమలపాకులు బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి , వేగంగా నయం కావడానికి సాంప్రదాయకంగా తమలపాకులను చూర్ణం చేసి గాయాలు, కాలిన గాయాలు, కీటకాల కాటుకు నేరుగా పూస్తారు.


తమలపాకులను ఎలా ఉపయోగించాలి?

తాజా ఆకులను నమలడం: జీర్ణక్రియకు, శ్వాసను తాజాగా ఉంచడానికి భోజనం తర్వాత నమలవచ్చు.

హెర్బల్ టీ: యాంటీమైక్రోబయల్ ప్రయోజనాల కోసం టీగా తయారు చేసి తీసుకోవచ్చు.

చికాకు నుండి ఉపశమనం కోసం ఆకులను చూర్ణం చేసి గాయాలు లేదా దద్దుర్లకు పూయవచ్చు.

ఆరోగ్య ప్రయోజనాలు కేవలం తమలపాకుకు మాత్రమే వర్తిస్తాయి. దానిని ఇతర పదార్థాలతో కలిపి పాన్ లాగా నమలడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయి.



## మఖానా, పాలు కలిపి తింటున్నారా..?

పాలు మఖానా కలిపి తీసుకుంటే.. లెక్కలేనన్నీ హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మఖానాలో ప్రోటీన్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్, కాల్షియం, విటమిన్ సి వంటి పోషకాలు ఉన్నాయి. పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు వంటి బహుళ పోషకాలు ఇందులో లభిస్తాయి. ఈ రెండింటినీ కలిపి తినటం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్ సులభంగా అందుతుంది. దీంతో కండరాలు దృఢంగా మారుతాయి. మఖానాలోని కార్బోహైడ్రేట్స్, పాలలోని సహజ చక్కెరలు శక్తిని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. పాలు, మఖానా కలిపి తీసుకుంటే ఎనర్జీ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునేవారు ఆహారంలో మఖానా పాలను చేర్చుకోవాలి. ఇది తక్కువ కేలరీల కంటెంట్‌ను కలిగి ఉంటుంది. పాలు, మఖానాలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే శరీరంలోని అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది.

## శాంసన్ ఔట్.. పరాగ్‌కి నో ఛాన్స్..

ఐపీఎల్‌లో ట్రేడ్ విండో వేడి రాజుకుంటున్న నేపథ్యంలో, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ట్రేడ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ డీల్ దాదాపు ఖరారైతే, రాజస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎన్నుకోవడం తప్పదు. ఈ కెప్టెన్సీ రేసులో సీనియర్లలో ఎవరూ లేకపోగా, ముగ్గురు భారతీయ యువ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే, చాలా మంది ఊహించినట్లుగా నిలకడగా జట్టులో కొనసాగుతున్న రియాన్ పరాగ్ కాకుండా, ధ్రువ్ జురేల్ లేదా యశస్వి జైస్వాల్ లలో ఒకరు రాజస్థాన్ పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని నివేదికలు వినిపిస్తున్నాయి.

కెప్టెన్సీ రేసు ముందంజలో ధ్రువ్ జురేల్..

సంజూ శాంసన్ నిష్క్రమించిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ పగ్గాలు చేపట్టడానికి ఎక్కువ అవకాశాలున్న ఆటగాడు ధ్రువ్ జురేల్. ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఓసారి చూద్దాం. .

జైస్వాల్ లేదా రియాన్ పరాగ్‌తో పోలిస్తే, జురేల్‌కు నాయకత్వ అనుభవం కొద్దిగా ఉంది. అతను గతంలో 2020 అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టుకు వైస్-కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఏడాది అతన్ని ఇండియా '%ూ%' వైస్-కెప్టెన్‌గా, సెంట్రల్ జోన్‌కు కెప్టెన్‌గా కూడా నియమించారు. రాజస్థాన్ యాజమాన్యం జురేల్‌పై అపారమైన విశ్వాసం ఉంచింది. అతన్ని రూ. 14 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకోవడం, జట్టులో అతని స్థానం పటిష్టంగా ఉండటాన్ని సూచిస్తుంది. జురేల్ వికెట్ కీపర్‌గా ఉండటం వల్ల, 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమం అతనికి అడ్డంకి కాదు. జట్టులో అతన్ని కచ్చితంగా 11 మందిలో కొనసాగించాల్సి ఉంటుంది. కెప్టెన్‌గా ఇది ఒక సానుకూల అంశం. ఇటీవల ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో జురేల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతని ఇటీవలి ప్రదర్శనలు అతని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచాయి.

పోటీలో యశస్వి జైస్వాల్ కూడా..

భారత ఓపెనర్‌గా దూసుకుపోతున్న యశస్వి జైస్వాల్ పేరు కూడా కెప్టెన్సీ చర్చలో ఉంది. రాజస్థాన్ క్రికెట్ డైరెక్టర్ కుమార్ సంగక్కర, ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో జురేల్, జైస్వాల్ ఇద్దరికీ భవిష్యత్తులో కెప్టెన్సీ బాధ్యతలకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు నివేదిక పేర్కొంది. జైస్వాల్ ఒక స్పెషలిస్ట్ ఓపెనర్ కాబట్టి, 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమం కారణంగా కొన్నిసార్లు బౌలర్ కోసం అతన్ని సబ్‌స్టిట్యూట్ చేయాల్సి వచ్చే అవకాశం ఉంది. అందుకే కెప్టెన్సీ రేసులో అతను జురేల్ కంటే కాస్త వెనుకబడ్డాడు.

రియాన్ పరాగ్‌కు నిరాశ..

రియాన్ పరాగ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ బలంగా సమర్థిస్తున్నప్పటికీ, కెప్టెన్సీ రేసులో మాత్రం పరాగ్ పేరు లేదని తాజా నివేదిక స్పష్టం చేసింది. గత సీజన్‌లో సంజూ శాంసన్ గాయపడినప్పుడు పరాగ్ ఎనిమిది మ్యాచ్‌లకు నాయకత్వం వహించినా, కేవలం రెండు మ్యాచ్‌లలోనే విజయం సాధించగలిగాడు. ఈ నేపథ్యం, కెప్టెన్సీ పాత్రకు అతన్ని దూరం చేసింది.

మొత్తం మీద, ఐపీఎల్ 2026 మినీ వేలం నాటికి సంజూ శాంసన్ ట్రేడ్ కనుక ఖరారైతే, రాజస్థాన్ రాయల్స్ జట్టు తన భవిష్యత్తు నాయకత్వాన్ని ధ్రువ్ జురేల్ లేదా యశస్వి జైస్వాల్ వంటి యువ భారతీయ ప్రతిభావంతులకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.




## అభిషేక్ శర్మ సీక్రెట్ బయటపెట్టిన యువరాజ్ సింగ్

భారత క్రికెట్‌లో యువ సంచలనంగా మారిన ఓపెనర్ అభిషేక్ శర్మ (%ూఎష్ట్రఱంష్ట్రవఎ ాష్ట్రఎతీఎఖ%) అద్భుత ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాపై ముగిసిన టీ20 సిరీస్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన ఈ యువ క్రికెటర్‌ను మాజీ దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. తాజాగా, యువరాజ్ సింగ్ తన శిష్యుడికి సంబంధించిన ఒక రహస్యాన్ని బయటపెట్టి, నవ్వులు పూయించాడు. అభిషేక్ శర్మ తన బ్యాట్‌లను ఎంతగానో ప్రేమిస్తాడనే విషయం గురించి యువరాజ్ సింగ్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, "ఈ మనిషి చచ్చిపోతాడు, తన్నులైనా తింటాడు, ఏడుస్తాడు కానీ.. తన బ్యాట్ మాత్రం ఎవరికీ ఇవ్వడు!" అంటూ చమత్కరించాడు.

బ్యాట్‌లంటే అంత పిచ్చి..!యువరాజ్ సింగ్ మాట్లాడుతూ, అభిషేక్ శర్మకు ఉన్న క్రికెట్ బ్యాట్‌ల పిచ్చి గురించి వివరించాడు. "అభిషేక్ శర్మ దగ్గర నుంచి మీరు ఏమైనా తీసుకోండి, కానీ బ్యాట్ మాత్రం తీసుకోలేరు. దాని కోసం వాడు కొట్లాడతాడు, ఏడుస్తాడు.. కానీ ఒక్క బ్యాట్ కూడా ఎవరికీ ఇవ్వడు. తన కిట్‌బ్యాగ్‌లో ఇంకా రెండు, మూడు బ్యాట్‌లున్నా కూడా, 'నా దగ్గర రెండే రెండు బ్యాట్‌లు ఉన్నాయి' అని అబద్ధం చెబుతాడు" అంటూ చెప్పుకొచ్చాడు.

ఈ వ్యాఖ్యలు చేసే సమయంలో పక్కనే ఉన్న అభిషేక్ శర్మ సిగ్గుతో చిరునవ్వు నవ్వడం, ఆ సంఘటనను ధృవీకరించినట్లయింది.

శిష్యుడిపై గురువు నమ్మకం..అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్ తొలి నాళ్లలో యువరాజ్ సింగ్ దగ్గర శిక్షణ పొందాడు. యువరాజ్ సూచనలు, మార్గదర్శకత్వంలోనే అభిషేక్ శర్మ విధ్వంసక బ్యాటర్‌గా మారాడు. యువరాజ్, శుభ్‌మన్ గిల్ వంటి యువ ఆటగాళ్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

యువరాజ్ మరింత జోక్ చేస్తూ, "వీడు నా బ్యాట్‌లన్నీ తీసుకుపోయాడు, నేను ఎప్పుడూ వద్దనలేదు. కానీ తన బ్యాట్ మాత్రం ఎవరికీ ఇవ్వడు," అని నవ్వేశాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.